# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ 30.07.2025 | 24 క్యారెట్లు 9,982.00 | కిలో వెండి 1,26,000 | 30 °C | సంపుటి:3 | సంచిక:212

www.vishalabharati.com

## బనకచర్ల ప్రాజెక్ట్‌ను అడ్డుకోవాల్సిందే: కేసీఆర్



- రైతాంగ సంక్షేమం కోసం పోరాటాలు మరింత ఉధృతం చేయాలి
- బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు
- ఆంధ్రా ప్రభుత్వం నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్ట్‌ను నిలువరించాల్సిందే బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను క్షేత్ర స్థాయిలో పోరాటాల కోసం సిద్ధం కావాలి
- ఆంధ్రా ప్రయోజనాలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం పాలనా
- కాంగ్రెస్, బీజేపీ పరస్పరం ఒకరి మీద ఒకరు విమర్శలు

2 లో



## ఎమ్మెల్సీ కవిత మూడు రోజులు

# నిరాహార దీక్ష

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన నిర్ణయం తీసుకున్నారు
- బీసీ బిల్లు సాధన మౌనదీక్షకు సిద్ధమయ్యారు
- ఈ నెల 4, 5, 6 తేదీల్లో హైదరాబాద్‌లో 72 గంటల నిరాహార దీక్ష
- ఈ మేరకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు
- బీసీ బిల్లు ఎంత అవసరమో చాటిచెప్పేందుకు దీక్ష
- 72 గంటల దీక్షకు ప్రభుత్వ అనుమతి కోరినట్లు తెలిపిన కవిత

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన నిర్ణయం తీసుకున్నారు. బీసీ బిల్లు సాధన మౌనదీక్షకు సిద్ధమయ్యారు. ఈ నెల 4, 5, 6 తేదీల్లో హైదరాబాద్‌లో 72 గంటల నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు

మిగతా 2 లో




## రిజర్వేషన్ల సుడిగుండంలో

# రేవంత్ సర్కార్..!

### ఆర్డినెన్స్‌లకు ఆమోద ముద్ర వేయించుకోవడానికి ఢిల్లీలోనే పోరాటం

బీసీ రిజర్వేషన్ల బిల్లు లేదా ఆర్డినెన్స్‌లకు ఆమోద ముద్ర వేయించుకోవడానికి ఢిల్లీలోనే పోరాటం చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. కాంగ్రెస్ పార్టీ తరపున కాకుండా ప్రభుత్వం తరపునే ఢిల్లీలో జంతర్ మంతర్ లో ధర్నా చేయాలని నిర్ణయించారు. వచ్చే నెలలో మూడు రోజుల పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులంతా ఢిల్లీలో మకాం వేసి ధర్నాలు, భేటీలు జరపనున్నారు. అయితే ఎన్ని చేసినా రిజర్వేషన్ల బిల్లుకు లేదా ఆర్డినెన్స్‌కు ఆమోదం లభించడం దాదాపుగా అసాధ్యం. కానీ బీజేపీని తప్పు పట్టవచ్చు. దాని వచ్చే లాభం ఎంత అనేది ఆమాత్రం అస్పష్టం. - విశాలభారతి, స్టేట్ బ్యూరో

- ప్రభుత్వం తరపునే ఢిల్లీలో జంతర్ మంతర్‌లో ధర్నా చేయాలి
- రిజర్వేషన్ల రాజకీయం చాలా అంటే చాలా జరిగిపోయిన రాజకీయం
- సుప్రీంకోర్టు పెట్టిన రూల్ ప్రకారం రిజర్వేషన్లు యాభై శాతం దాటకూడదు
- అన్ని రాష్ట్రాల్లోనూ ఈ లిమిట్ కు రిజర్వేషన్లు చేరాయి
- ఆర్డినెన్స్‌కు ఆమోదం లభించడం దాదాపుగా అసాధ్యం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించింది
- స్థానిక సంస్థలకు పదవి కాలాలు ముగిసిపోయి చాలా కాలం అయింది

2 లో



## కేబినెట్ కీలక నిర్ణయం..

# ప్రతి 5 కిమీ ఒక బీర్ కేఫ్

- తెలంగాణ కేబినెట్ మీటింగ్‌లో కీలక నిర్ణయం
- సమావేశంలో మొత్తం 25 అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు
- రవాణా, మౌలిక సదుపాయాల కల్పనకు కేబినెట్ ఆమోదం
- వీటిల్లో ఒకటి మందుబాబులకు ఎగిరి గంతేసే వార్త
- చెక్ పోస్టుల రద్దుకు నిర్ణయానికి కేబినెట్ ఆమోదం
- నగరంలోని ప్రతి 5 కిమీ, పట్టణాల్లో 30 కిమీ మినీ బ్రూవరీలు
- మద్యం షాపుల లైసెన్స్‌లకు కూడా నోటిఫికేషన్లు జారీ

2 లో

## బిచ్చగాళ్లకు బీరు, బిర్యానీ..

## పోర్న్ చూపించి వీర్యం సేకరణ

- సృష్టి ఫర్టిలిటీ సెంటర్ కేసులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి
- నిర్వాహకుల అరాచకాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడవుతున్నాయి
- క్లీనిక్ నుంచి ఐవీఎఫ్, సరోగసీ కేసుల రికార్డులను స్వాధీనం
- రైల్వే స్టేషన్ ఫుట్ పాత్‌లపై ఉండే బిచ్చగాళ్ల నుంచి వీర్యం
- రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్నవారిని సృష్టి టార్గెట్ చేసుకునేది
- డబ్బు, బీరు, బిర్యానీ ఆఫర్ చేసి వీర్యం సేకరించేవారు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
సృష్టి ఫర్టిలిటీ సెంటర్ కేసులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ నిర్వాహకుల అరాచకాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడవుతున్నాయి. దర్యాప్తులో

మిగతా 2 లో



## ఉత్తమ్, కోమటిరెడ్డి మధ్య

# “టైం బాంబ్”

- - మంత్రుల మధ్య గంట సమయం చిచ్చు పెట్టింది
- ఓ మంత్రి ఆలస్యంగా వచ్చారని మరో మంత్రి వెళ్లిపోయారు
- ఈ ఘటన బేగంపేట ఎయిర్ పోర్టులో జరిగింది
- నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తిగా నిండింది
- గేట్లు ఎత్తాల్సిన అవసరం పడింది
- సాగర్ గేట్లను తెలంగాణ ప్రభుత్వం ఓపెన్ చేయాల్సి ఉంటుంది
- గంటన్నర ఆలస్యంగా వచ్చిన ఉత్తమ్ కుమార్ రెడ్డి



2 లో

vishalabharathi Telugu Daily

విశాలభారతి
తెలుగు దిన పత్రిక

బుధవారం
30.07.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com




## అనుమతి లేకుండా ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

**ఎస్సై ఊర సృజన్ కుమార్**

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండల కేంద్రంలోని దాదా సాహెబ్ కాలనీ పరిధిలోని వాగు నుండి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న దాదా సాహెబ్ కాలనీకి చెందిన ఎస్కే కరీం,ఎస్కే సాల ట్రాక్టర్లను పట్టుకొని వారిని అదుపులోకి తీసుకుని ట్రాక్టర్లను స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై కేసు నమోదు చేసిన దేవరుప్పుల మండల ఎస్సై ఊర సృజన్ కుమార్.ఎవరైనా పర్మిషన్ లేకుండా వాగు నుండి అక్రమంగా ట్రాక్టర్లలో ఇసుకను ఇతర మండలాలకు గానీ,గ్రామాలకు గానీ తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# రిజర్వేషన్ల సుడిగుండంలో రేవంత్ సర్కార్..!

**రాజ్యాంగాన్ని సవరిస్తేనే బీసీ రిజర్వేషన్లు...**
రిజర్వేషన్ల రాజకీయం చాలా అంటే చాలా జరిగిపోయిన రాజకీయం. దేశవ్యాప్తంగా జరుగుతున్నాయి. సుప్రీంకోర్టు పెట్టిన రూల్ ప్రకారం రిజర్వేషన్లు యాభై శాతం దాటకూడదు. అన్ని రాష్ట్రాల్లోనూ ఈ లిమిట్ కు రిజర్వేషన్లు చేరాయి. కానీ డిమాండ్లు పెరిగిపోతూనే ఉన్నాయి. ఇప్పుడు ఆ రిజర్వేషన్లను ఇవ్వాలంటే.. రాజ్యాంగసవరణ చేయాలి. ప్రస్తుత పరిస్థితుల్లో అది సాధ్యం కాదు. ఏదైనా రాజకీయ పార్టీ రిజర్వేషన్లు ఇస్తామంటే ప్రజలు కూడా నమ్మడం మర్చిపోయారు. అదో జిమ్మిక్ అనుకుంటున్నారు.

**42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ...**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ ఉద్దేశం.. కేంద్రంలోనూ తమ పార్టీ అధికారంలోకి వస్తుందని.. అప్పుడు దేశవ్యాప్తంగా కులగణన చేసి జనాభా ప్రాతిపదికన అందరికీ రిజర్వేషన్లు ఖరారు చేస్తామని అనుకున్నారు. కానీ కేంద్రంలో కాంగ్రెస్ రాలేదు. ఇప్పుడు చెప్పినట్లుగా తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరాలి.
తమ పార్టీ కేంద్రంలో రాలేదు కాబట్టి కష్టమని ప్రజలను కన్విన్స్ చేయాల్సింది పోయి.. పోరాడి సాధిస్తామని రాజకీయం ప్రారంభించారు.

**స్థానిక ఎన్నికలను రిస్క్‌లో పెట్టుకుని ఏం ప్రయోజనం?**
స్థానిక సంస్థలకు పదవి కాలాలు ముగిసిపోయి చాలా కాలం అయింది. వాటికి ఎన్నికలు నిర్వహించాలని కోర్టు కూడా ఆదేశించింది.
కోర్టు ఉత్తర్వుల ప్రకారం నెలాఖరులోపు రిజర్వేషన్లు ఖరారు చేసి.. ఆ తర్వాత రెండు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంది. కానీ బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఆర్డినెన్స్ వెనక్కి రాకపోవడంతో.. ఆ రిజర్వేషన్లు ఖరారు చేయలేదు. చేయాలని కూడా అనుకోవడం లేదు. అంటే స్థానిక ఎన్నికలు మళ్లీ వాయిదా పడినట్లే. స్థానిక ఎన్నికలు నిర్వహించకపోతే కాంగ్రెస్ పార్టీ క్యాడర్ కూడా ఇబ్బందికరమే. కేంద్రం నుంచి ఆయా సంస్థలకూ రావాల్సిన నిధులూ రావు. స్థానిక ఎన్నికలకు భయపడుతున్నారని విపక్షాలు విమర్శించే అవకాశం ఉంది.



**బీజేపీపై నిందలేసి తప్పించుకోవచ్చా?**
తాము నిఖార్సుగా ఉన్నామని.. కులగణన చేవట్టామని బీసీలకు రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని కాంగ్రెస్ బీజేపీని అంటోంది. సాధ్యం కానీ హామీని కాంగ్రెస్ పార్టీ ఇస్తే తాము ఎందుకు అమలు చేయాలని బీజేపీ అనుకుంటుంది. ఈ రాజకీయంలో కాంగ్రెస్ పార్టీ బీజేపీని నిందించడం ఖాయమే. కానీ ఇది వర్కవుట్ అవుతుందా అన్నదే అసలు ప్రశ్న.

## కేబినెట్ కీలక నిర్ణయం.. ప్రతి 5 కిమీ ఒక బీర్ కేఫ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ కేబినెట్ మీటింగ్‌లో.. పలు కీలక అంశాలపై చర్చించి.. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో మొత్తం 25 అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఆపై రవాణా, మౌలిక సదుపాయాల కల్పన, పట్టణాభివృద్ధి విభాగాలకు సంబంధించిన.. పలు ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటిల్లో ఒకటి మందుబాబులకు ఎగిరి గంతేసే వార్త కాగా.. మరొకటి రవాణా శాఖకు సంబంధించి.. చెక్ పోస్టుల రద్దుకు నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆ వివరాలు..తెలంగాణ రాష్ట్ర కేబినెట్ మద్యం ప్రియులకు శుభవార్త చెప్పింది.
దీనిలో భాగంగా నగరంలోని ప్రతి 5 కిమీలకు, పట్టణాల్లో 30 కిమీలకు ఒకటి చొప్పున మినీ బ్రూవరీలను ఏర్పాటు చేయనున్నారు. కోర్ తెలంగాణ అర్బన్ సిటీ ప్రాంతం, మున్సిపల్ కార్పొరేషన్లలో మినీ బ్రూవరీలను ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనికోసం మైక్రో బ్రూవరీస్ చట్టంలో.. అవసరమైన మార్పులు చేసి.. వాటిని త్వరలోనే అమలు చేయాలనే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. త్వరలోనే దీన్ని అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది.
ఈ నిర్ణయం అమల్లోకి వస్తే.. తెలంగాణ రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలలో మైక్రో బ్రూవరీల ఏర్పాటుతో ఇన్ స్టంట్ బీర్ కేఫ్‌లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. దీని ప్రకారం నగరంలో ప్రతి 5 కిమీ, పట్టణాల్లో 30 కిమీలకు ఒకటి చొప్పున మినీ బ్రూవరీలు ఏర్పాటు



కానున్నాయి. అలానే త్వరలో మద్యం షాపుల లైసెన్స్‌లకు కూడా నోటిఫికేషన్లు జారీ చేయబోతున్నట్లు సమాచారం.
రవాణా శాఖకు సంబంధించిన తెలంగాణ కేబినెట్ ముఖ్య నిర్ణయంగా.. రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న అంతర్రాష్ట్ర చెక్ పోస్టులను రద్దు చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం తెలంగాణ సరిహద్దుల్లో మొత్తం 15 చెక్ పోస్టులు ఉన్నాయి. అయితే కొన్ని రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం.. నేషనల్ హైవేల మీద వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా చూడటం కోసం అంతర్రాష్ట్ర చెక్ పోస్టులను తొలగించాని అన్ని రాష్ట్రాలకు సూచించింది. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా చెక్ పోస్టులను తొలగించాలనే నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటితో పాటు తెలంగాణ కేబినెట్ భేటీలో ప్రధానంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై చర్చ సాగింది. ప్రస్తుతం ఇది రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉండటంతో.. ఆగస్టు నెలలో రాష్ట్రపతిని నేరుగా కలిసి విజ్ఞప్తి చేయడానికి వీలుగా అపాయింట్‌మెంట్ కోరాలని కేబినెట్ నిర్ణయించింది.

## ఎమ్మెల్సీ కవిత మూడు రోజులు నిరాహార దీక్ష

(మొదటి పేజీ తరువాయి)
సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ.. దేశానికి బీసీ బిల్లు ఎంత అవసరమో చాటిచెప్పేందుకు దీక్ష చేస్తున్నట్లు తెలిపారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

**అనుమతి లేకపోయినా దీక్ష తప్పదు..**
72 గంటల దీక్షకు ప్రభుత్వ అనుమతి కోరినట్టు తెలిపిన కవిత.. అనుమతి రాకపోతే ఎక్కడ కూర్చుంటే అక్కడే దీక్ష కొనసాగిస్తానని స్పష్టం చేశారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహ స్థాపన కోసం తాను చేపట్టిన దీక్షకు ప్రభుత్వం వెనక్కి తగ్గిందని గుర్తు చేశారు. బీసీ బిల్లు కోసం దేశవ్యాప్తంగా చైతన్యం అవసరమని, తాను చేపట్టనున్న దీక్ష ఒక మొదటి మెట్టు మాత్రమేనని కవిత స్పష్టం చేశారు. ఈ ఉద్యమం కొనసాగుతుందని, రాష్ట్రం మొత్తం దానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

**ఇదేమైనా సత్రం భోజనమా?**
తాము ఢిల్లీలో ధర్నాకు సిద్ధమవుతున్నప్పుడు మంత్రి పొన్నం ప్రభాకర్.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ధర్నాకు రావాలి అని చెప్పడాన్ని తప్పుబట్టారు. ఇది సత్రం భోజనమా అని విరుచుకుపడ్డారు. అఖిలపక్షం పేరుతో ధర్నా నిర్వహించాలంటే రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అన్ని పార్టీలకు లేఖలు పంపించాలని డిమాండ్ చేశారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని



వెల్లడించారు.
రాష్ట్రానికి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా వారు రిజర్వేషన్ల అంశంలో ఏమీ చేయలేకపోతున్నారని మండిపడ్డారు. బీసీ సీఎం, బీసీ ప్రధాని అంటూ మాట్లాడే బీజేపీకి వాస్తవంగా బీసీలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అంతే కాకుండా గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులపై చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతోందని ఆరోపించారు. తమిళనాడులో గవర్నర్ బిల్లుపై జాప్యం చేస్తే కోర్టుకు వెళ్లి తీర్పు తెచ్చుకున్నట్టు తెలిపారు.

# ఉత్తమ్, కోమటిరెడ్డి మధ్య "టైం బాంబ్"

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణ మంత్రుల మధ్య గంట సమయం చిచ్చు పెట్టింది. ఓ మంత్రి ఆలస్యంగా వచ్చారని మరో మంత్రి వెళ్లిపోయారు. ఈ ఘటన బేగంపేట ఎయిర్ పోర్టులో జరిగింది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తిగా నిండింది. గేట్లు ఎత్తాల్సిన అవసరం పడింది. సాధారణంగా ఇలా ప్రాజెక్టుల గేట్లు ఎత్తే కార్యక్రమాన్ని సంబరంగా నిర్వహిస్తారు. అధికారులు ఎత్తరు. ముఖ్యమంత్రి లేదా మంత్రులు హాజరవుతారు. శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు నిండినప్పుడు ఏపీ సీఎం చంద్రబాబు గేట్లు ఓపెన్ చేశారు. నాగార్జున సాగర్ గేట్లను తెలంగాణ ప్రభుత్వం తరపు వారు ఓపెన్ చేయాల్సి ఉంటుంది. అందుకు తెలంగాణ మంత్రులు రెడీ అయ్యారు.

**షెడ్యూల్ కన్నా గంటన్నర ఆలస్యంగా వచ్చిన ఉత్తమ్ కుమార్ రెడ్డి...**
మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు హెలికాప్టర్ బేగంపేట ఎయిర్ పోర్టులో రెడీగా ఉంది. నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్లగొండ జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హెలికాప్టర్ లో నాగార్జున సాగర్ వెళ్లి క్రస్ట్ గేట్లు ఎత్తాల్సి ఉంది. షెడ్యూల్ ప్రకారం ఉదయం 9 గంటలకే బేగంపేట్ విమానాశ్రయానికి చేరుకున్న కోమటిరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ మరో మంత్రి ఉత్తమ్ కోసం ఎదురు చూశారు. 10 గంటల వరకు ఎయిర్ పోర్టుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాలేదు. తమను 9 గంటలకు రమ్మని 10 గంటల వరకు రాకపోవడం ఏంటని కోమటిరెడ్డి



వెంకటరెడ్డి అసహనానికి గురయ్యారు. ఉత్తమ్ వచ్చిన తర్వాత సాగర్ వెళ్లి మళ్లీ తిరిగి వచ్చే సరికి చాలా సమయం పడుతుందని.. ముందుగా సమయం కేటాయించిన చాలా పనులు ఉన్నాయని చెప్పి కోమటిరెడ్డి వెళ్లిపోయారు.

**వెయిట్ చేసి అసహనంతో వెళ్లిపోయిన కోమటిరెడ్డి...**
కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెళ్లిపోయిన కొంత సేపటి తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి వచ్చారు. కోమటిరెడ్డి వెళ్లిపోయారని తెలుసుకుని ఫోన్ చేసి రావాల్సిందిగా కోరేందుకు ప్రయత్నించారు. కానీ కోమటిరెడ్డి అందుబాటులోకి రాలేదు. అప్పటికే నాగార్జున సాగర్ డ్యాం పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకుంది. ఉన్న పళంగా గేట్లు ఎత్తకపోతే.. గేట్ల పై నుంచి నీరు దూకుతుందని అధికారులు సమాచారం ఇచ్చారు. దాంతో .. కోమటిరెడ్డి లేకుండానే హెలికాప్టర్ లో నాగార్జున సాగర్ వెళ్లిన ఉత్తమ్, అడ్లూరి లక్ష్మణ్ క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. అప్పటికే సాగర్ నీరు.. గేట్ల పై నుంచి కిందకు వెళ్లడం ప్రారంభం అయింది. గేట్లు ఎత్తడం లేట్ అయినట్లయితే.. పై నుంచి నీళ్లు కిందకు వెళ్లిపోయేవి.



## బనకచర్ల ప్రాజెక్ట్‌ను అడ్డుకోవాల్సిందే: కేసీఆర్

- రైతాంగ సంక్షేమం కోసం పోరాటాలు మరింత ఉధృతం చేయాలి
- బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు
- ఆంధ్రా ప్రభుత్వం నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్ట్‌ను నిలువరించాల్సిందే
- బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను క్షేత్ర స్థాయిలో పోరాటాల కోసం సిద్ధం కావాలి
- ఆంధ్రా ప్రయోజనాలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం పాలనా
- కాంగ్రెస్, బీజేపీ పరస్పరం ఒకరి మీద ఒకరు విమర్శలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
రాష్ట్ర ప్రభుత్వం విఫలమైన నేపథ్యంలో రాష్ట్ర రైతాంగ సంక్షేమం కోసం.. వ్యవసాయ సంక్షోభాన్ని నివారించడం కోసం.. రాజీ లేని పోరాటాలు మరింత ఉధృతం చేయాలి అని బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ సాగునీటి రంగాన్ని ఆగం చేసే దిశగా.. ఆంధ్రా ప్రభుత్వం నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ నిలువరించాల్సిందే అని కేసీఆర్ తేల్చిచెప్పారు. అందుకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను క్షేత్ర స్థాయిలో పోరాటాల కోసం కార్యోన్ముఖులను చేయాలని పార్టీ శ్రేణులకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.
రాష్ట్ర రైతాంగ సంక్షేమం కాపాడడం%ౌ% వ్యవసాయ సంక్షోభాన్ని నివారించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పాలన వైఫల్యాలను ఎండగడుతూ తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు పార్టీ తరఫున క్షేత్ర స్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణ మీద ఎర్రవెల్లి నివాసంలో అధినేత కేసీఆర్ సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు పార్టీ సీనియర్ నేతలు హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి పాల్గొన్నారు.
తెలంగాణ రైతుల ప్రయోజనాలను ఫణంగా పెట్టి ఆంధ్రా ప్రయోజనాలను కాపాడేందుకు స్వయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే పాలనా విధానాలను అమలు చేయడం దుర్మార్గం అని కేసీఆర్ మండిపడ్డారు. తమను నమ్మిన పాపానికి, తెలంగాణ రైతాంగానికి.. శాశ్వత అన్యాయం వడిగడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గపు వైఖరిని తీవ్రంగా ఎండగట్టాలి. ఇక్కడ చంద్రబాబు.. అక్కడ మోదీల ప్రయోజనాలను కాపాడేందుకు రాష్ట్ర సీఎం తహతహ లాడుతుండడాన్ని తెలంగాణ సమాజం గమనిస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగా పండబెట్టి.. వానాకాలం నాట్లు అయిపోతున్నా కూడా.. ఇంతవరకు రైతాంగానికి సాగునీరు అందించని రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రజాక్షేత్రంలో నిలదీయాలి. కన్నెపల్లి పంప్ హౌస్ దగ్గర గోదావరి జలాలను ఎత్తిపోయాలి. పంపులను ఆన్ చేయాలి. చెరువులు, కుంటలు, రిజర్వాయర్లను నింపాలని కేసీఆర్ డిమాండ్ చేశారు.
రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉంది. రైతులు వరి నాట్లు వేసుకుంటున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం క్షమించరాని నేరం దీని మీద పోరాటాలు చేయాలి. కాంగ్రెస్, బీజేపీ పరస్పరం ఒకరి మీద ఒకరు విమర్శలు చేసుకుంటూ కాలయాపన చేస్తూ రాష్ట్ర ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తున్నారు. దీనిమీద బీఆర్ఎస్ పార్టీ గట్టిగా రెండు పార్టీలను నిలదీయాలి. ఇప్పటికే ప్రజా సమస్యల మీద పోరాడేందుకు బీఆర్ఎస్ విద్యార్థి విభాగాన్ని బలోపేతం చేస్తున్న దిశగా%ౌ% మిగతా అన్ని అనుబంధ వ్యవస్థలను బలోపేతం చేసి వాళ్లను క్షేత్రస్థాయిలో పోరాటంలో ప్రజలతో మమేకం చేయాలని కేసీఆర్ సూచించారు.



## బిచ్చగాళ్లకు బీరు, బిర్యానీ.. పోర్న్ చూపించి వీర్యం సేకరణ

భాగంగా సృష్టి క్లీనిక్ నుంచి ఐవీఎఫ్, సరోగసీ కేసుల రికార్డులను స్వాధీనం చేసుకున్నారు నార్త్ జోన్ గోపాలపురం పోలీసులు. సికింద్రాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో, రైల్వే స్టేషన్ ఫుట్ పాత్‌లపై ఉండే బిచ్చగాళ్ల నుంచి వీర్యం సేకరించినట్టుగా తెలుస్తోంది.
వీర్యం ఇచ్చేందుకు బిచ్చగాళ్లకు బీరు, బిర్యానీ ఆఫర్ చేసేవారు. అంతేకాదు.. వీర్యం తీసుకునేముందు వారికి పోర్న్ చూపించేవారని తెలుస్తోంది. ఇక సృష్టికి వచ్చిన దంపతుల గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు. వారి వివరాల ఆధారంగా కాల్స్ చేస్తున్నారు. సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్‌కు హైదరాబాద్‌లోనే కాదు.. ఇతర రాష్ట్రాల్లోనూ బ్రాంచీలు ఉన్నాయని తెలిసింది.
సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్నవారిని సృష్టి టార్గెట్ చేసుకునేది. బిచ్చగాళ్లు, అమయాకులను గుర్తించేవారు. డబ్బు, బీరు, బిర్యానీ ఆఫర్ చేసి వీర్యం సేకరించేవారు. మరోవైపు సికింద్రాబాద్ లోనే ప్రారంభించిన ఇండియన్ స్పెర్మ్ టెక్ సంస్థపై కూడా పోలీసులు దాడి చేశారు. దీనితో సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌కు సంబంధాలు ఉన్నట్టుగా గుర్తించారు.
అనేక మంది నుంచి అండాలు, వీర్యం సేకరించినట్టుగా తెలుస్తోంది. రోజూవారీ కూలీలు, పేదరికంలో ఉండేవారు, యువకులను టార్గెట్‌గా చేసుకునేవారు. వీర్యం ఇస్తే నాలుగువేల రూపాయల వరకు ఇచ్చేవారు. అండం ఇచ్చే మహిళలకు రూ.25 వేలలోపు ధర మాట్లాడేవారని తెలుస్తోంది.

vishalabharathi Telugu Daily

విశాలభారతి
తెలుగు దిన పత్రిక

బుధవారం
30.07.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com



## నల్లమందు పట్టివేత

**3.5 లక్షలు విలువచేసే సరుకు స్వాధీనం**



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
మూడున్నర లక్షలు విలువచేసే నల్లమందును ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. అత్తాపూర్ లోని పాండురంగ నగర్ లో ఈ ఘటన జరిగింది. 750 గ్రాముల నల్లమందును జిల్లా ఎక్సయిజ్ టాస్క్ ఫోర్స్ సిఐ ప్రవీణ్ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. రాజస్థాన్ కు చెందిన దినేష్ అనే నిందితుడిని అరెస్ట్ చేసి అతని నుంచి 3,50,000 రూపాయల విలువచేసే నల్లమందు, ఓ బైక్, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం శంషాబాద్ ఎక్సయిజ్ పోలీసులకు అప్పగించారు.



## కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**కీసర, విశాలభారతి:**
మంగళవారం కీసర మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సెంటర్ డిఎం అండ్ హెచ్ ఓ ఉమా గౌరీ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజుకు ఎన్ని ఓపి కేసులు ఉంటాయని ఎన్ని ప్రసవాలు జరుగుతాయని మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్ రోజుకు ఎంతమందికి వేస్తారని అడిగారు ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నారా అని ఈ ఆసుపత్రి కింద ఎన్ని సబ్ సెంటర్లు ఉన్నాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ ను మెడిసన్ రూమ్ నో ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి వర్షం నీరు కురిసి గోడలు నిమ్మ రావడం పరిశీలించిన కలెక్టరు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగం వారిని ఆదేశించారు. 24 గంటలు వైద్య సేవలు అందించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారూ. ఆస్పత్రికి అవసరమైన మరమ్మత్తులు సంబంధించిన ప్రతిపాదనలు తనకు పంపాలని మెడికల్ ఆఫీసర్ కు కలెక్టర్ సూచించారు. అనంతరం జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణాలను స్థలాన్ని ఆర్ డి ఓ ఉపేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యటనలో కీసర ఎమ్మార్వో అశోక్ మెడికల్ ఆఫీసర్ ఆసుపత్రి సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగాపదో తరగతి విద్యార్థి మృతి



**తొర్రూరు, విశాలభారతి:**
ఎలుకల మందు తాగి పదవ తరగతి విద్యార్థి ఆత్మహత్య ప్రయత్నం చేసి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా,తిరుమలగిరి మండలం, మర్రికుంట తండాకు చెందిన భానోత్ వెంకన్న అనిత దంపతుల కుమారుడు,బానోత్ వెంకటచైతన్య(15), తొర్రూరు పట్టణ కేంద్రంలోని అభ్యాస్ ప్రైవేటు పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం పాఠశాల హాస్టల్‌లో ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. వెంటనే యాజమాన్యం ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. సోమవారం రాత్రి చికిత్స పొందుతూ వెంకట చైతన్య మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు స్కూల్ ఎదుట మృతదేహంతో నిరసన తెలిపారు. తమ కుమారుడి మృతికి స్కూల్ యాజమాన్యమే కారణమని ఆరోపిస్తూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తండ్రి వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు ఎస్సై ఉపేందర్ తెలిపారు.

## రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి

**ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి**



**కురవి, విశాలభారతి:**
యూరియా బ్లాక్ మార్కెట్లకు తరలకుండా చర్యలు తీసుకొని ప్రతి రైతుకు యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి సూచించారు. మానుకోట ఇన్చార్జ్ జిల్లా వ్యవసాయ అధికారి అజ్మీర శ్రీనివాస్ రావుకి వారి కార్యాలయంలో మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారస్తులు యూరియా కృత్రిమ కొరత సృష్టించకుండా తనిఖీలు నిర్వహించి, షాపులలో నిలువ యూరియాను పట్టికలలో చూపించాలని, బ్లాక్ మార్కెట్ కు తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి రైతుకు యూరియా అందే విధంగా సక్రమమైన పద్ధతిలో చర్యలు చేపట్టాలని సూచించారు.



## ఘనంగా అమ్మవారి బోనాల పండుగ

**సికింద్రాబాద్, విశాలభారతి:**
మేడిబావిలో అమ్మవారి బోనాల పండుగ ముగింపు సందర్భంగా జై భవాని మాతా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కిషన్ సింగ్, లతా సింగ్, శివ తదితరులు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు నాయకులు దాడిగ సందీప్ రాజ్, గడ్డం ప్రసాద్, రవిశంకర్, చింతల రాజేందర్, బబ్లు, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## కీసర సీఐగా బాధ్యతలు చేపట్టనున్న అర్వపల్లి ఆంజనేయులు



**కీసర, విశాలభారతి:**
సోమవారం రాత్రి రాచకొండ కమిషనరేట్లో పలువురు సి ఐ లను బదిలీ చేసిన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు. కీసర సి ఐ గా విధులు నిర్వహించిన కాస్పరాజు శ్రీనివాస్ ఉద్యోగ రీత్యా ఎస్ ఓ టి కి బదిలీ అయ్యారు. భువనగిరి స్పెషల్ బ్రాంచ్ లో విధులు నిర్వహిస్తున్న అర్వపల్లి ఆంజనేయులు కీసర సి ఐ గా రానున్నారు. బుధవారం ఉదయం కీసర పోలీస్ స్టేషన్లో రిపోర్టింగ్ చేసి బాధ్యతలు చేపట్టనున్నారు. గతంలో కీసరలో ఎస్ ఐ గా పనిచేసిన అర్వపల్లి ఆంజనేయులు.

# ఆదివాసీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



- సిపిఎం ఆధ్వర్యంలో కూనవరం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా
- సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి

**మణుగూరు, విశాలభారతి:**
మండల పరిధిలోని రేగులగండి గ్రామ ఆదివాసీలు అభివృద్ధికి ఆమడ దూరంలో నివసిస్తున్నారని,ఆదివాసీల మౌలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మంగళవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో కూనవరం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ, ఆదివాసీ గ్రామాల సమస్యలు పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు విఫలం చెందాయని ఆయన అన్నారు. రేగులగండి గ్రామం ఏర్పడి 45 సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఆదివాసీల గ్రామాల సమస్యలను పరిష్కరించడంలో పాలక యంత్రాంగం వైఫల్యం చెందారని ఆరోపించారు. కూనవరం గ్రామ పంచాయతీకి కూతవేటు దూరంలో ఉన్న రేగుల గండి గ్రామానికి కనీస రహదారి సౌకర్యం లేక ఆదివాసీలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివాసీలకు అనారోగ్య సమస్యలు వస్తే ఆదివాసీలు కూనవరం వరకు రోగులను మంచంపై మోసుకొచ్చే పరిస్థితి దాపురించిందని వారన్నారు. గ్రామంలో అంతర్గత రహదారులు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, గతంలో ఐటిడిఏ ద్వారా సోలార్ ఏర్పాటు చేశారని సోలార్ కూడా మూడు సంవత్సరాల నుండి మరమ్మత్తులకు గురికావడంతో ఆదివాసీలు అంధకారంతో కుళ్లిపోతున్నాయని, రాత్రి సమయంలో పిల్లాపాపలతో భయాందోళనకు గురవుతున్నారని ఆయన తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల భవనం చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో ఇటీవల కురుస్తున్నటువంటి వర్షాలకు పాఠశాల చుట్టూ మడుగులుగా ఏర్పడి నీరు నిలవడంతో అందులో దోమలు వృద్ధిచెంది పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు విష జ్వరాల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదే పాఠశాలలో చదువుకుంటున్న బాలుడు విష జ్వరంతో మృతి చెందినటువంటి సంఘటన కూడా ఉందని తెలియజేశారు. పై సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. పరిష్కరించని ఎడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నైనారపు నాగేశ్వరరావు, బండారి సారికగుండి భీమయ్య, కారం భీమయ్య, గంగరాజు, దేవయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనానికి భూమి పూజ



**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలం సింగరాజుపల్లి గ్రామంలో అంబేద్కర్ భవనానికి ప్రభుత్వపరంగా 5 లక్షల రూపాయలు సహాయ సహకారాలతో ఈరోజు దళిత సేవా సంఘం అధ్యక్షులు కొంగరి మురళి ఆధ్వర్యంలో భూమి పూజ చేసి భవనానికి ముగ్గు పోసి పునాది ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కొంగరి మురళి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించి గత ఐదు సంవత్సరాలుగా మేము కోరుకున్న అంబేద్కర్ భవనం ఇప్పుడు నిర్మించుకుంటున్నందుకు ఈ భవనం నిర్మాణానికి సహకరించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ మా సంఘం ఎల్లవేళలా మీకు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మేడ రామయ్య, మేడ. ఏసోబు, నల్ల యాదగిరి, మేడ.నాగభూషణం, తాళ్ల పెల్లి ఐలయ్య, రాపాక.ఐలయ్య, రాపాక నర్సయ్య, కొంగరి రాములు, మేడ రాములు, రాపాక రోషాలు, మేడ యాదగిరి,మేడ రాజు, తాళ్ పెల్లి బిక్షపతి,మేడ యాదగిరి, రాపాక సురేందర్, కొంగరి రాజయ్య, రోడ్డ ఆంజనేయులు, తాళ్ల పెల్లి వేణు, నల్ల పవన్, రాపాక సంతోష్, లక్ష్మణ్, మరియు గ్రామ పెద్దలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



**నాచారం, విశాలభారతి:**
నాచారం డివిజన్ సమస్యలపై ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తో కలిసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని కలిసిన నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్. నాచారం డివిజన్లోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు విషయమై చర్చించడం జరిగింది. నూతన వార్డు కార్యాలయానికి లిఫ్ట్ ఏర్పాటు హిందూ స్మశాన వాటికను వైకుంఠధామముగా తీర్చిదిద్దుట రైతు బజార్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణము విస్టి కాలనీకి మంజూరైన 20 లక్షల రూపాయల సిమెంటు రోడ్డు పనులు తిరిగి రీవాల్యుయేషన్ చేయాలని బాబా నగర్ లోని రెడ్డి స్మశాన వాటికలో అభివృద్ధి పనుల విషయమై పటేల్ కుంట చెరువు సుందరీ కరణ మరియు అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. పైన తెలిపిన అన్ని అభివృద్ధి పనులకు జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి హామీ ఇవ్వడం జరిగింది.

## ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండల ఫోటో గ్రాఫర్స్,వీడియో గ్రాఫర్స్ ల నూతన కమిటీని ఎన్నుకున్న మండల ఫోటో గ్రాఫర్స్,వీడియో గ్రాఫర్స్ యూనియన్ సభ్యులు. అధ్యక్షుడిగా ఇనుముల నాగరాజు, ఉపాధ్యక్షుడిగా నల్ల సతీష్,ప్రధాన కార్యదర్శిగా నోముల సతీష్,కార్యదర్శిగా రెడ్డి రాజుల శ్రీకాంత్, కోశాధికారిగా బానోతు సంతోష్, గౌరవ అధ్యక్షుడిగా బండారి యాదగిరి, జనగామ జిల్లా ముఖ్య సలహాదారుడిగా అమృతం ఆంజనేయులు, జనగామ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా గుగులోతు నరేందర్ నాయక్,కుటుంబ భరోసా అధ్యక్షుడిగా బానోతు వీరు నాయక్ లను నూతనంగా ఎన్నుకున్నారు. కమిటీ ఏర్పాటు అనంతరం ఇనుముల నాగరాజు కమిటీని ఉద్దేశించి ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్లో ఏ విధమైన ఇబ్బందులు ఎదురైనా ఏ సమస్యలున్న నేను అందుబాటులో ఉంటానని, అదేవిధంగా ఎవరికి ఎటువంటి ఇబ్బందులయినా సహాయ సహకారాలు



ఫోటోగ్రాఫర్లకు ఎల్లప్పుడూ ఉంటుందని,నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నాకి బాధ్యత అప్పజెప్పిన ఫోటోగ్రాఫర్స్ మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ సభ్యులు వెంకట్, సోమేష్, సుధీర్, నాగేష్, యాకేష్ పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం
30.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## నాగ దేవత ఆలయాన్ని దర్శించుకున్న కార్పొరేటర్ కళ్లెం



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** నాగుల పంచమి సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి , హయత్ నగర్ పాత రోడ్డులో ఉన్నటువంటి నాగ దేవత అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు, వారితో పాటు జీవన్ అన్న మిత్ర బృందం సభ్యులు చెన్న రెడ్డి, బద్దం రవీందర్ రెడ్డి,వి హెచ్ పి నాయకులు బొడ్డుపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను సందర్శించిన తుంగతుర్తి రవి



- విద్యా వ్యవస్థను మెరుగుపరిచేందుకు రేవంత్ సర్కార్ కృషి
- హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యం, మిస్ చార్జీల పెంపు హర్షనీయం

**మేడిపల్లి, విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్ బాబు తో కలిసి సందర్శించారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను,విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహార పదార్థాలను, నిత్యం పెడుతున్న ఆహార పట్టికను, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ విద్యా వ్యవస్థను అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, గురుకుల విద్యార్థులకు,హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యాన్ని అందిస్తూ,నాణ్యమైన ఆహారం,మంచి పోషకాలు అందించేందుకు మెస్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. మేడిపల్లిలో సుమారు 480 మంది విద్యార్థులు ఉన్నారని,పాఠశాల ప్రిన్సిపాల్ సీసీ కెమెరాలు ఏర్పాటు ఐమాక్స్ లైట్లు,వీక్లీ ఫోగ్గింగ్, వాటర్ ట్యాప్స్, శానిటేషన్, ఏర్పాటుకు కృషి చేస్తానని తుంగతుర్తి రవి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ శ్రీదేవి,ప్రణయ్, నాగరాజు, శ్రీకాంత్, ఉపేందర్, సాయి, అజయ్ ఉపాధ్యాయబృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల కలలకి రూపం దిద్దిన ప్రభుత్వం

**రేవంత్ రెడ్డి నాయకత్వంలో మారుతున్న తెలంగాణ**

**కురవి, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామంలో గుగులోతు బుజ్జి, దశరథ్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేయించిన సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లూనావత్ విజయ్ నాయక్ మాట్లాడుతూ %–% "ఇది కేవలం ఓ ఇంటికి మంజూరు కాదు... ఇది పేదల గౌరవానికి వేసిన ముగ్గు" అని అన్నారు. "రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం అమలవుతోంది. ఉచిత గృహాలు, మహిళలకు రూ.2500 మద్దతు, నిరుద్యోగులకు భృతి, రూ.500కు గ్యాస్ సిలిండర్, పెంచిన పింఛన్లు %–% ఇవన్నీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల విజయగాథలు." అవినీతి లేకుండా పారదర్శకంగా గృహాల కేటాయింపు జరుగుతుండటం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని విజయ్ నాయక్ చెప్పారు. "మాట ఇచ్చిన కాంగ్రెస్%౯%% మాట నిలబెట్టుకున్నదీ కాంగ్రెస్," అని గర్వంగా చెప్పారు.




## ఇది మణుగూరు బైకర్ సృష్టించిన ఘనత!

**నమ్మకం ఉంచుకుంటే ఏదీ అసాధ్యం కాదు**

**ఆత్మవిశ్వాసంతో సాగిన ఒక చారిత్రక విజయయాత్ర**

**మణుగూరు, విశాలభారతి:** జాన్ వెస్లీ కుమారుడు డేనియల్ వెస్లీ, బైక్‌పై హిమాలయాలకు విభిన్న లక్ష్యాలతో అద్భుతమైన ప్రయాణం చేశారు. ఆయన లద్దాఖ్ ప్రాంతాల్లోని అత్యంత క్లిష్టమైన మార్గాల్లో ప్రయాణించి, ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మోటరబుల్ పాస్ అయిన ఉమ్లింగ్ లా పాస్, అలాగే ఖార్దుంగ్ లా పాస్, చాంగ్ లా పాస్, భారతదేశం, పాకిస్తాన్ సరిహద్దు వద్ద ఉన్న థాంగ్ గ్రామం, భారతదేశం, చైనా సరిహద్దులో ఉన్న డెంచాక్ ప్రాంతం వరకు బైక్ మీద చారిత్రాత్మక ప్రయాణం చేశారు.

ఆయన ఈ ప్రయాణం ద్వారా ఒక గొప్ప సందేశాన్ని అందించారు.

తక్కువ ఆక్సిజన్ స్థాయిలు, తీవ్ర చలి, ప్రమాదకర మార్గాలు ఇవన్నీ ఎదుర్కొంటూ డేనియల్ వెస్లీ తన సంకల్పబలంతో విజయాన్ని సాధించారు.

ఈ సాహసోపేతమైన ప్రయాణం యువతకు ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తోంది. మనల్ని మనమే నమ్ముకున్నప్పుడు ఎంతైనా సాధ్యమే అని ఆయన తన ప్రయాణం ద్వారా నిరూపించారు.



# ఘనంగా అమ్మవారి బోనాల పండుగ

తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గము ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు బౌద్ధనగర్ లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తెదేపా బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు గరిగె ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈవేడుకల్లో తెదేపా నాయకులు, నాయకురాళ్లు పాల్గొని ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు వెంకటస్వామి, పొట్టిశ్రీను, చంద్రమోహన్, మురళికృష్ణ, చిరంజీవి రాజు, శేషిరెఖ, కట్టా రాములు, శ్రీనుయాదవ్, దేవేందర్, రాజు, శంకర్, సుధాకర్, డెంటల్ ప్రవీణ్, సాయిరాం, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు, - సికింద్రాబాద్, విశాలభారతి



## లాడ్జికి తీసుకెళ్లి యువతిపై అత్యాచారం

**రాజేంద్రనగర్, విశాలభారతి :** ఓ యువతిని లాడ్జికి తీసుకెళ్లి ఆమె బంధువు అత్యాచారానికి పాల్పడిన సంఘటన శంషాబాద్ ఆర్ జి ఐ ఏ పిఎస్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ బాలరాజు కథనం ప్రకారం.. కర్ణాటక రాష్ట్రంలోని ఉమ్నబాద్ ప్రాంతానికి చెందిన వీరయ్య కొన్ని రోజుల క్రితం తన బంధువైన డిగ్రీ చదువుతున్న యువతిని ఓ వివాహ వేడుకలో చూశాడు. ఆమెపై మనసు పడ్డ వీరయ్య ప్రేమిస్తున్నానని చెప్పి వలలో వేసుకున్నాడు. మాయమాటలు చెప్పి మాట్లాడుకుందామని ఈనెల 22న శంషాబాద్ లోని ఓ లాడ్జికి తీసుకెళ్లి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. అత్తాపూర్లో నివాసం ఉండే ప్రవర్తనలో తేడా రావడంతో కుటుంబసభ్యులు నిలదీయడంతో జరిగిన విషయం తెలిపింది. ఆదివారం శంషాబాద్ లోని ఆర్ జి ఐ ఏ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. నిందితుడిని మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ బాలరాజు తెలిపారు.




## యూరియా కొరత తీర్చాలి

**తొర్రూరు, విశాలభారతి:** పంటలకు యూరియా కొరత రైతులను వేధిస్తుందని, దానిని వెంటనే తీర్చాలని ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఏఐకేఎంఎస్ కార్యాలయంలో సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారన్నారు. అరకొరగా స్టాక్ వస్తుండటంతో దూర ప్రాంతాల నుంచి రైతులు మండల కేంద్రానికి వచ్చేలోపే యూరియా నిల్వలు అయిపోతున్నాయన్నారు.

సహకార సంఘాలలో అరకొరగా నిల్వలు ఉండడంతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సాగు విస్తీర్ణానికి అనుగుణంగా యూరియా పంపిణీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.

దీంతో రైతులు ఏమి చేయాలో తెలియని పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వం యూరియా అమ్మకం కేంద్రాలను పెంచాలని డిమాండ్ చేశారు. యూరియాను అందుబాటులో ఉంచి రైతులకు అవసరానికి తగిన విధంగా ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతాంగానికి యూరియా అందుబాటులో ఉంచాలని లేనిపక్షంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో రైతాంగ ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాకన్న, బిక్షపతి, సాయిలు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ హెచ్ -65 పై మరణ మృదంగం

- వాహనదారుల అరచేతిలో పాదాచారుల ప్రాణాలు హరి
- హడలెత్తిస్తున్నా రహదారి
- రోడ్ ఎక్కాలంటే భయం ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిందే

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** ఎల్బీనగర్ చింతలకుంట చెక్పోస్ట్ నుండి అబ్దుల్లాపూర్మెట్ మండలం వరకు చేపట్టిన పనులతో అంతా గందరగోళంగా మారింది నిత్యం ఆ మార్గంలో ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అస్తవ్యస్తంగా సర్వీసు రోడ్లు వరద ముంపు కాలనీ రోడ్లు మనిషి లోతున కూరుకుపోవడం ఇలా అనేక కష్టాలను ఆ ప్రాంతం వాసులు ఎదుర్కోవాల్సి వస్తుంది, అబ్దుల్లాపూర్మెట్ మండలంలో సగటున వారానికొకరు రహదారిపై చనిపోతున్నారు రోడ్డునది వాహనాల కోసమే పాదాచారులకు కాదు అన్నట్లుగా ఇంజనీర్లు ఈ జాతీయ రహదారిని అభివృద్ధి చేస్తుండడం తో ప్రమాదాలు నిత్యం ఏదో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి, గత ఏడాది కాలంగా హయత్ నగర్, పెద్ద అంబర్పేట్, అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలో సుమారుగా వందల మందికి పైగా రోడ్డు ప్రమాదాల్లో తమ ప్రాణాలనుపోగొట్టుకుంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రోడ్డు దాటాలంటే 5 కిలోమీటర్లు నడవాల్సిందేనా?**

భాగ్యలత సీఎంఆర్ షాపింగ్ మాల్ ఎదురుగా బస్ స్టాప్ నందు దిగే ప్రయాణికులు, వార్డ అండ్ డిడ్ పాఠశాల వద్ద రోడ్డును దాటుతూ ప్రమాదాలకు గురవుతున్నారు, యూటర్న్ తీసుకునేందుకు 5 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుంది, దీంతో 95శాతం మంది అపసవ్య దిశలో రాకపోకలు సాగిస్తున్నారు. స్కూలుకు ఎదురుగా ఉన్న కాలనీవాసులు తమ పిల్లలకు స్కూల్ వద్ద కు తీసుకు వెళ్లాలన్న తిరిగి తమ పిల్లలను ఇంటికి తీసుకువెళ్లాలన్నా గ్రిల్స్ మధ్య నుంచి సందుల్లో దూరి జాతీయ రహదారిపై నుండి దాటుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు, లక్ష్మారెడ్డి పాలెం పెద్ద అంబర్పేటలో ఓఆర్ఆర్ ( రోడ్డు ఓవర్ బ్రిడ్జి) వద్ద రోడ్డు విస్తరణ జరగకపోవడంతో తరచూ వాహనదారులు ఎదురెదురు ఢీకొంటున్నాయి, దీనితోపాటు క్యాండర్ షైన్ హై స్కూల్ కు వెళ్లే పిల్లలు తల్లిదండ్రులు సైతం నిత్యం నరక యాతన ను అనుభవిస్తున్నామని వాపోయారు. ఈ జాతీయ రహదారి ఎన్ హెచ్ -65 కు ఇరువైపులా సుమారు 18 నుంచి 20 లక్షల జనాభా నివాసం ఉంటున్నట్లు ఈ ప్రాంతంలో విద్యాసంస్థలు కళాశాలలు షాపింగ్ కేంద్రాలతో కోసం స్థానికులు నిత్యం జాతీయ రహదారిపై అటు ఇటు గా వెళ్తుంటారని జాతీయ రహదారి పొడవున గ్రీల్స్ ఏర్పాటు చేయడంతో రోడ్డు దాటడం ప్రాణ అంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని దాటాల్సి వస్తుందని అన్నారు. నిత్యం ప్రజల రాకపోకలను రద్దీగా ఉండే ప్రాంతాలలో ఫుట్వేర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని అధికారులను, స్థానిక ప్రజా ప్రతినిధులను కోరడం జరిగింది.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.